**కథ**

# ఇంటర 'వ్యూ'

యల్లాప్రగడ సువర్చలాదేవి

''ఎక్స్‌క్యూజ్‌మీ... ఐయామ్ ధనుష్'' రిక్రూట్‌మెంట్ ఆఫీసర్‌కి తన బయోడేటా అందిస్తూ అన్నాడు.


''నిన్న జరిగిన రిటర్న్ టెస్ట్‌లో సెలక్ట్ అయ్యాను. ఈరోజు గ్రూప్ డిస్కషన్స్‌కి రమ్మన్నారు'' మర్యాదగా ఇంగ్లీషులోనే అన్నాడు.

''ఓ..ప్లీజ్ వెల్‌కమ్. ఆ ముందుకెళ్ళండి. అక్కడ మావాళ్ళు ఉంటారు. మీ డీటైల్స్ తీసుకొని మీరు ఎవరిని కాంటాక్ట్ చేయాలో చెప్తారు'' అంటూ చాలా గౌరవంగానే ఆహ్వానించాడు.

నిన్నటికి, ఈరోజుకి ఎంత తేడా! నిన్న ఇదే మనిషిని కనీసం దగ్గరగా కలవటానికి కూడా వీలు లేకపోయింది. అవును మరి జనం! సందుకో ఇంజనీరింగ్, గొందుకో డిగ్రీ కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుంటే గ్రాడ్యుయేట్లకేం తక్కువ. ఎక్కడ చూసినా వాళ్ళే. నిన్న 'వాకిన్' అని పేపరులో కనబడగానే వేలం వెర్రిగా ఎగబడ్డారు. తప్పదు కాంపిటీషన్. పాపం! అందుకే ఈ రిక్రూటర్ మహానుభావుడు ఎందరితో అని పర్సనల్‌గా మాట్లాడగలడు. అందుకే దూరం నుంచే ఎవరు ఏం చేయాలో, ఎటెళ్ళాలో మైకులోనే చెప్పాడు. అతని దగ్గరకు వెళ్దామనుకొన్న అభ్యర్థులందరిని సెక్యూరిటీ వాళ్ళు కంట్రోల్ చేశారు. మరి అదే పెద్దమనిషి ఇవాళ తనకింత మర్యాద ఇస్తున్నాడంటే దానికి కారణం నిన్న పరీక్ష రాసిన అనేక వేల మందిలో నుండి సెలక్టయిన కొందరిలో తనూ ఒకడు!

ఆలోచనలను పక్కకు పెట్టి, తనను తాను పరిచయం చేసుకొని విషయం చెప్పాడు అక్కడ కూర్చొని వివరాలు చెక్ చేస్తున్న రిక్రూట్‌మెంట్ వాళ్ళతో. వాళ్ళేదో 'ఫామ్' నింపమని ఇచ్చారు. ఆ తతంగం అంతా అయ్యాక ధనుష్‌ని ఓ కాన్ఫరెన్స్ హాల్లోకి తీసుకెళ్ళారు. పూర్తి ఆధునికతను సంతరించుకొన్న గది అది. వాల్ టు వాల్ కార్పెట్, సెంట్రల్ ఎయిర్ కండీషన్డ్, రివాల్వింగ్ చెయిర్స్, గోడలకు అందమైన డిజైన్స్, రంగులు, అక్కడక్కడా మోడ్రన్ ఆర్ట్ పెయింటింగ్స్ మరీ అర్థం కాకపోయినా ఆ రూమ్‌లో అలాంటివే బాగుంటాయేమో! అని సర్దిచెప్పుకొన్నాడు.

రూమ్‌లో అక్కడక్కడ అందమైన మొక్కలున్న కుండీలు.. టేబుల్ మధ్యలో అందమైన పూలు ఉన్న ఫ్లవర్ వాజ్. వావ్! ఇదేనా తను పనిచేయబోయే ఆఫీసు! ఒక్కక్షణం ఒళ్ళు గగుర్పొడిచింది. కానీ అంతలోనే ఓ మూల ఏదో భయం. ఏమో! ఈ కంపెనీలో ఉద్యోగం రావడం అంత తేలిక కాదుట. అభ్యర్థులని సెలక్ట్ చేయడానికే చాలా తతంగంట. అదేంటో తనకిప్పుడే అర్థమవుతోంది. కాబట్టి ఇప్పుడే లేనిపోని ఆశలు కల్పించుకోవటం అనవసరం. మనసుని అదుపులో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.



తనకి ఉద్యోగం ఎంత అవసరమో తనకి బాగా తెలుసు. ఇప్పటికే ఎన్ని ఇంటర్వ్యూలకి వెళ్ళాడో ఎన్నింటికి అప్లై చేశాడో తనకొక్కడికే తెలుసు. అనవసరంగా ఇంట్లో వాళ్ళకి లేనిపోని ఆశలు కల్పించడం ఇష్టం లేక అన్ని వివరాలు ఇంట్లో చెప్పలేదు. దానికీ ఓ కారణం ఉంది. ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టిన కొత్తల్లో దాదాపు ఓ ఉద్యోగం వచ్చినంత పైన సంబర పడ్డాడు. దాంతో ఇంట్లోవాళ్ళు ఓ అడుగు ముందుకేసి స్వీట్లు కూడా పంచబోయారు. ఆరోజు తాను అప్లై చేసిన కంపెనీలో ఆరు ఖాళీలు ఉన్నాయి. తనేమో చివరి పదిమందిలో ఉన్నాడు.

ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన

ఇంటర్వ్యూ టైమ్‌లో తను మిగతా అభ్యర్థుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఆ ఉద్యోగానికి నైటుషిఫ్టుల్లో కూడా పనిచేసే అవసరం ఉంటుందని తేలింది. అలాగైతే తాను చేయలేనని ఓ మహిళా అభ్యర్థి అంది. అలాగే తరచూ క్యాంపులకి వెళ్ళాల్సి ఉంటుందని తేలడంతో వ్యక్తిగత కారణాల వలన తాను ఈ ఊళ్ళోనే ఉండే ఉద్యోగం అయితేనే చేస్తానని ఓ అభ్యర్థి అనడం, రిటర్న్ టెస్ట్‌లో ర్యాంకు ప్రకారం గానీ, ఎకడమిక్స్ రికార్డ్ ప్రకారంగానీ తాను మరో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థుల కంటే బెటర్‌గా ఉండటమే ఆనాటి తన ఆనందానికి కారణం. కానీ ఎలా పోయిందో తెలీదు ఆ ఉద్యోగం తనకి రాలేదు. కాబట్టే ఇప్పుడింత టెన్షన్.

కాసేపట్లోనే ఆ కాన్ఫరెన్స్ రూమ్ నిండింది. మొత్తం పన్నెండు మంది అభ్యర్థులున్నారు. ఇంతలో ఓ రిక్రూటర్ వచ్చి గ్రూప్ డిస్కషన్ రూల్స్ చెప్పి తన వైపు నుండీ అబ్జర్వ్ చేసే జడ్జిలను పరిచయం చేసి, చివరగా టాపిక్ చెప్పి వెళ్ళిపోయాడు.

టాపిక్ 'బ్రెయిన్ డ్రెయిన్'.

మన దేశంలో సరైన అవకాశాలు లేక విదేశాలకు వలస వెళ్ళిపోతున్న మన దేశపు మేధోసంపతి గురించి. దీనికి కారణాలు, ఆపటానికి తీసుకోవలసిన చర్యలు, ఈ ప్రమాదానికి ఎవరెవరు ఎంతెంత కృషి చేయాలి.. ఇలా కాన్ఫరెన్స్ రూమ్ అంతా వాదోపవాదాలు, ఛలోక్తులు, చెణుకులు, వ్యంగ్యాస్త్రాలతో నిండిపోయింది.

దీనికి మొత్తం తప్పు ప్రభుత్వానిదే అన్నాడు ఒకడు.

ప్రభుత్వాలు తాము ఎలక్షన్లలో ఖర్చుపెట్టిన డబ్బు ఎలా రాబట్టాలా అని చూడటమే తప్ప యువతకి ఉపాధి అవకాశాలు కల్పించడం పట్ల ఎలాంటి శ్రద్ధ కనబర్చటం లేదన్నాడు. ప్రభుత్వ రంగం అంతా లంచాలతో, రికమండేషన్లుతో, రిజర్వేషన్లతో నిండిపోతే అర్హత, ప్రతిభ గల యువతకి దిక్కేంటన్నాడు. అవుట్ సోర్సింగ్‌కి విదేశాలలో తీవ్రమైన ప్రతిఘటన ఎదురవుతుంటే మన దేశంలో ప్రయివేట్ రంగం మాత్రం ఎంత మందికని ఉపాధి ఇస్తోందంటూ వాదించాడు.

కాన్ఫరెన్స్ రూమ్ మరో అసెంబ్లీని తలపిస్తోంది. సగం, సగం మంది అభ్యర్థులు ఒక్కో జట్టుగా వాళ్ళకి తెలియకుండానే విడిపోయారు. పరిస్థితి అర్థం చేసుకొన్న ధనుష్ తెలివిగా మరో వర్గానికి నాయకుడిగా ఎదగాలని ''తప్పంతా ప్రభుత్వాలదే కాదు, మన యువతపై కూడా ఉందంటూ'' డిస్కషన్‌ని తనవైపు తిప్పుకొన్నాడు. లక్షలు పోసి విదేశాల్లో చదవటం, ఆ చదవడానికి అయిన ఖర్చుని రాబట్టుకోవడానికి అక్కడే ఉండిపోయి ఉద్యోగాలను చేస్తూ మాతృభూమిని మరవటం మన తప్పు కాదా! మనమే అక్కడి నుండీ ఇక్కడకు వచ్చి మనమే ఇతరులకు ఉద్యోగావకాశాలు ఎందుకివ్వకూడదంటూ ప్రశ్నించాడు. అలా ఇండియా వచ్చి ఇక్కడే కంపెనీలు పెట్టి ఎందరికో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ 'బ్రెయిన్ డ్రెయిన్'ని కొంతవరకైనా అరికట్టిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలను గుర్తుచేశాడు. పాతదైనా తెలిసిన నానుడే ప్రయోగించాడు. ''ఈ దేశం మనకేం ఇచ్చింది అనే దానికంటే, మనం ఈ దేశానికేం ఇచ్చాం'' అనే ధోరణిని నొక్కి వక్కాణించాడు. అవకాశాలు లేవు, లేవు అంటూ ఇతరులను నిందించే ఈ సోకాల్డ్ మేధావులు రేపు కాస్త ఎక్స్‌పీరియన్స్ రాగానే ఇన్నాళ్ళు తమకు ఉద్యోగం ఇచ్చి ఆదుకొన్న కంపెనీలకు గుడ్‌బై కొట్టి 'గ్రోత్' కోసమని వేరే కంపెనీలకు వలస వెళ్ళటం లేదా! మరి మన ఇండియన్లకోసం, మన ఇండియాకొచ్చి మన దేశంలో కంపెనీలు పెట్టి ఉద్యోగావకాశాలను కల్పించే వాళ్ళని విమర్శించే హక్కు మనకెక్కడిది అంటూ ప్రశ్నించాడు. ధనుష్ వైపు చేరిన వాళ్ళ సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ అప్పటికే ఆ కంపెనీ పెద్దల దృష్టిలో మాత్రం పడ్డాడు ధనుష్. తనకి కావల్సింది అదే. వాదోపవాదాలకు సమయం మాత్రమే అడ్డుకట్టవేయగలిగింది.

అనుకొన్నట్లుగానే గ్రూప్ డిస్కషన్స్‌లో విజయవంతమయ్యాడు. ఈసారి అతని మొహంలో టెన్షన్ తాలూకు రిలీఫ్‌కన్నా కొద్దిగా విజయగర్వమే తొంగి చూసింది.

మరో రెండు రోజుల్లో టెక్నికల్, మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ తతంగాలన్నీ ముగిశాయి. ఇక మిగిలింది ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూ. కానీ దానికి మరో వారం టైమిచ్చారు.

ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. ఆ కంపెనీ తనకి కావలసిన వివిధ శాఖలకు అభ్యర్థులని వేరు వేరుగా విడగొట్టి ఆ శాఖవారినే వారికి కావల్సిన అభ్యర్థులని ఎన్నుకొనే అవకాశం ఇచ్చింది. తన పేరు ఉన్న గ్రూప్ వెతుక్కొన్నాడు. ప్రతి గ్రూప్‌లో ఇద్దరూ లేక ముగ్గురు కన్నా లేరు. కానీ ప్రతి గ్రూప్ నుండీ తీసుకొనేది ఒక్కరినే. మళ్ళీ అతనిలో టెన్షను చోటుచేసుకుంది.

తన గ్రూప్‌లోని తన ప్రత్యర్థి ఎవరా అని ఆత్రంగా చూశాడు. 'ప్రియంవద' అని కన్పించింది. మనసులో ఎక్కడో ఒక మూల అలజడి. ప్రియంవద, తనకి ఇష్టమైన పేరు. తాను చిన్నప్పుడు చూసిన తన అభిమాన హీరో చిరంజీవి సినిమా 'దొంగమొగుడు'లో హీరోయిన్ పేరు. అంతేకాదు, తనకి భవిష్యత్‌లో భార్య అయ్యే అమ్మాయికి ఆ పేరు ఉంటే బాగుంటుందనుకొనేవాడు. లేదా తనే ఆ

## త్రిష డ్రెస్సుల మోజు

త్రిష సినిమా షూటింగులకోసం విదేశాలకెళ్లిందంటే చాలట... అక్కడ ఎక్కువగా షాపింగు చేసేది డ్రెస్సులే. షూటింగు అయ్యాక ఏమాత్రం ఖాళీ దొరికినా ఇక బట్టల షాపింగుకి బయల్దేరి వెళ్లిపోయి అక్కడ షాపులలో నచ్చిన డ్రెస్సులన్నీ కొని పారేస్తుందిట. అంత మోజుపడి కొనుక్కున్న డ్రెస్సుల్ని పోనీ కొంత కాలం వాడుతుందా అంటే అదీ లేదుట.. ఒకటి రెండుసార్లు వేస్కుని ఆ తర్వాత వాటిని ఎవరికైనా ఇచ్చేయమని వాళ్ల మమ్మీకి చెబుతుందిట.



పేరుతో పిలవాలని సరదాపడిన రోజులు గుర్తొచ్చాయి. ఆ పేరుని తన పెళ్ళిచూపుల్లో పెళ్ళికూతురు చెబితే ఎంత సంతోషించేవాడో! కానీ ఇక్కడ సన్నివేశం వేరు. ఇప్పుడామే తన ప్రత్యర్థి. ఇన్ని పోటీ పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూలు దాటి ఇక్కడికొచ్చిందంటే ఆ అమ్మాయి తక్కువేం కాదు. కాబట్టి ఈ ఉద్యోగం ఆమెకో, తనకో తప్పదు. టెన్షనల్లా ఆ ఒక్కరూ ఎవరనేదే!

అతని టెన్షన్‌ని దూరం చేస్తూ లాబీలోకి అప్పుడే ఓ అమ్మాయి ప్రవేశించింది. సన్నగా, పల్చగా, తెల్లగా, సుకుమారంగా ఉన్నట్లుంది. పెద్ద ఖరీదు కాకపోయినా లేత గోధుమరంగు చుడీదార్ ఆ అమ్మాయిలోని ఆకర్షణని, డిగ్నిటీని మరింత పెంచుతోంది. మెడలో సన్నని గొలుసు, చెవులకు ఏవో జూకాలు చూస్తే మిడిల్ క్లాస్ అమ్మాయిలానే ఉన్నా ఏదో ఆకర్షణ, అందం. కాసేపు తాను వచ్చింది ఇంటర్వ్యూకని గాని, ఆమే తన ప్రత్యర్థి అని గానీ మరిచిపోయి ఆ అమ్మాయినే చూస్తూ ఉండిపోయాడు.

ఇంతలో ఆ-అమ్మాయి కూడా తన వైపు చూసేసరికి ఎందుకో సభ్యత కాదనిపించి తల పంపకించాడు. తొలిచూపులోనే ఆమె తనకి నచ్చింది. కానీ ఇది సమయం, సందర్భం కానే కాదు. ఓ సారి పైన చూసి అక్కడ అందమైన లైట్స్‌తో అద్భుతంగా డిజైన్ చేసి ఉన్న ఫాల్స్ సీలింగ్ మాత్రమే ఉండటంతో తిరిగి చూపుని ఓసారి ఆ అమ్మాయి వైపు మరల్చి, ఆ అమ్మాయి తన దగ్గరున్న ఏవో పేపర్స్ చూస్తుండటంతో కాసేపు చూసి తిరిగి వాచ్ వంక చూసుకొన్నాడు. దాదాపు ఓ గంట సేపు ఉంది చిట్టచివరి ఇంటర్వ్యూకి. ఈ గంట ఎలా గడుస్తుందో అనుకొన్నాడు భారంగా. కానీ అతనికి తెలియంది ఒకటుంది. అది ఆ గంట తన జీవితంలోనే ఓ పెద్ద మార్పు తీసుకురాబోతున్నదని!

''హాయ్! అయామ్ స్నేహ ఫ్రమ్ హెచ్‌ఆర్'' అంటూ ఓ అమ్మాయి పలకరింపుతో ఒక్కసారి ఉలిక్కిపడి లేచి నిల్చుని చిరునవ్వు నవ్వాడు. అప్పటికే ఆ అమ్మాయి షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి చేయి చాచడంతో సుతారంగా షేక్ హ్యాండ్ ఇచ్చి తనని పరిచయం చేసుకొన్నాడు.

ఆ అమ్మాయి ''జస్ట్ ఎ మినిట్'' అంటూ ఆ ఇంటర్వ్యూకొచ్చిన అమ్మాయి దగ్గరికి వెళ్ళి ఆమెతోనూ పరిచయం చేసుకొని ఇద్దరినీ ఓ చిన్న డిస్కషన్ రూమ్‌లో కూర్చోబెట్టి, ఆఫీస్ బాయ్‌ని పిలిచి ఇద్దరికీ కాఫీ తెప్పించి, కాసేపట్లో వస్తానంటూ వెళ్ళింది. ధనుష్‌కి ఎందుకో గుండె దడ పెరిగింది. జీవితంలో తొలిసారిగా ఓ అందమైన అమ్మాయితో ఒంటరిగా ఒక రూమ్‌లో. రూమ్‌లో ఏసీ ఎక్కువగానే ఉన్నా అతనికి చెమట పడుతోంది.

మరీ ఏం మాట్లాడకపోతే బాగుండదని ఏవో ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్, కాలేజీ వివరాలు మాట్లాడాడు. టాపిక్ కాసేపు ఇప్పుడున్న కాంపిటీషన్ వరల్డ్‌పైన, యూత్ మనస్తత్వాలపైనా, ఉద్యోగాలనిచ్చే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలపైన... ఇలా సాగింది. ఎక్కువగా తనే మాట్లాడుతున్నట్లు అనిపించింది ధనుష్‌కి. ఆమె పైపైన సమాధానాలు ఇవ్వడం, ఈ కాలపు అమ్మాయిలలాగా ఎక్కువగా మాట్లాడటం, విరగబడి నవ్వడం లాంటి చేష్టలకు దూరంగా ఉండటంతో తనకి ఇక ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. కాసేపువారిద్దరి మధ్యా మౌనం తాండవించింది.

కాసేపటికి నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ తనే అడిగింది ''ఈ ఉద్యోగం మీకెంతవరకూ అవసరం?''

ఊహించని ఆ ప్రశ్నకు ఒక్కక్షణణ తత్తరపడి ''చాలా అవసరం'' అన్నాడు అర్థం కానట్లుగా.

''నాకూ చాలా అవసరం. మాది సామాన్య మధ్య తరగతి కుటుంబం. అక్క పెళ్ళికి ఇస్తానన్న కట్నం డబ్బే ఇంకా మా వాళ్ళు ఇవ్వలేదు. దాంతో మా అక్క ప్రస్తుతం మా ఇంట్లోనే ఉంటోంది. దాని పెళ్ళికి చేసిన అప్పులకి, ఇల్లు గడపడానికి, నా చదువుకి.. ఇలా అంతా నాన్నే చూడాల్సి వస్తోంది. ఇక కూతురైనా కొడుకైనా నేనే కాబట్టి నేనే వాళ్ళకి ఏదో విధంగా హెల్ప్ చేయాలన్నది నా ఆశ. బాధ్యత కూడా'' ఉపోద్ఘాతాలు, ఉపమానాలు లేకుండా డైరెక్టుగా చెప్పేసింది.

'అంటే! ఇప్పుడు నన్నుగానీ కొంపదీసీ ఉద్యోగం త్యాగం చేయమంటుందా!' అయోమయంలో పడ్డాడు ధనుష్.

''ఇప్పుడు నేనేదో సినిమా కష్టాలు చెప్పి మిమ్మల్ని సెంటిమెంటల్ బ్లాక్‌మెయిల్ చేసి ఉద్యోగం సంపాదించాలని కాదు నా ఉద్దేశ్యం. అంతే కాదు మీకు ఈ ఉద్యోగం చాలా అవసరం అంటున్నారంటే మీకూ ఏవో ప్రాబ్లమ్స్ ఉంటాయనే అనుకొంటున్నాను. ఇక ఈ ఉద్యోగం మనిద్దరిలో ఒకరికే ఇస్తారు''

'ఏదో మామూలు మధ్యతరగతి పిల్ల అనుకొన్నాను! గట్టిదే. ఇంతకీ ఈ అమ్మాయి ఏం చెప్తోంది' ఆలోచనల్లో ఉన్నాడు ధనుష్.

''ఒకవేళ ఈ ఉద్యోగం మీకు రాకపోతే ఏం చేస్తారు?''

చిన్నపాటి పిడుగు పడ్డట్లైంది ధనుష్‌కి. నిజానికి తాను ఈ విషయమే పెద్దగా ఆలోచించలేదు. కారణం ఈ అమ్మాయిని తక్కువగా అంచనా వేయడం. పైగా ఆ ఉద్యోగం తనకే వచ్చేసినట్లే అనుకొంటున్నాడు అప్పటికే. తన తండ్రి త్వరలో రిటై

## సంగీతకు 'బహుమతి'

**కొంతమందికి గ్లామర్, టాలెంట్ రెండూ వున్నా కూడా కెరీర్‌లో కలిసిరాదు. అలాంటి లిస్టులోకి సంగీత కూడా చేరుతుంది. ఖడ్గం, పెళ్లాం ఊరెళితే లాంటి విజయవంతమైన సినిమాల్లో నటించినా కూడా సంగీత కెరీర్ నత్తనడకగానే సాగడం ఆమెకే కాదు సినీ పండితులకు కూడా వింతగానే అనిపిస్తుంది. అయితే ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో నిర్మాణం అవుతున్న 'బహుమతి' సినిమా ఆమె కెరీర్‌కి మంచి బ్రేక్ తెస్తుందని అంటున్నారు ఆమె సన్నిహితులు. సంగీత కెరీర్ హిట్ బహుమతి త్వరలోనే రావాలని ఆశిద్దాం.**



రవబోతున్నాడు. పెళ్ళి కావాల్సిన చెల్లెలుంది. తన ఇంట్లో తనకు బరువు బాధ్యతలున్నాయి. ఇప్పటికే ఎన్నో ఉద్యోగ ప్రయత్నాలు చేసి మానసికంగా కూడా బాగా అలసిపోయాడు. ప్రస్తుతం ఒక మంచి ఉద్యోగానికి అతి చేరువలో ఉన్నాడు. ఈ ఉద్యోగం దొరికితే తమ ఆర్థిక స్థితే పూర్తిగా మారిపోతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోకూడని ఉద్యోగం. కానీ ఈ అమ్మాయి చూస్తే అంత తక్కువేం కాదు. చాలా తెలివిగల అమ్మాయి లాగా ఉంది. ఆ అమ్మాయి అన్నట్లుగా ఒకవేళ తనకీ ఉద్యోగం రాకపోతే తన ఆశల సౌధం మొత్తం కూలిపోతుంది. మళ్ళీ తేరుకోవడం చాలా కష్టం.

ఆలోచనల్లో మునిగిన ధనుష్ ప్రియంవద పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు. ''నాదీ అదే ప్రశ్న. మీరైతే ఏం చేస్తారు'' తనే అడిగాడు.

''చాలా కష్టమైన ప్రశ్న అదే ఆలోచిస్తున్నాను ఇందాకట్నించి'' అంది నెమ్మదిగా.

''అందుకే నాదొక ప్రపోజల్'' అంది కాసేపటికి.

''చెప్పండి, ఫర్వాలేదు. ఇద్దరికీ మంచి జరిగే ఏ ప్రపోజల్ అయినా నాకు ఓకేనే'' అన్నాడు ఆమె ఏం చెప్పబోతోందా అని ఆతృతతో.

కాసేపు మౌనం తర్వాత చిన్నగా అంది ''మీకభ్యంతరం లేకపోతే మీకిష్టమైతే, మనం మ్యారేజ్ చేసుకొందాం!''

కరెంట్‌షాక్ కొట్టిన వాడిలా అయిపోయాడు ధనుష్.

బీచ్ ఒడ్డున సరదాగా ఆడుతూ, పాడుతూ తిరుగుతున్న వాళ్ళు సునామి రాకతో ఉక్కిరిబిక్కిరి అయిపోయినట్లుగా ఉంది అతడి మనసు. అయితే తేడా అల్లా వాళ్ళు భయంతో, బాధతో అయితే తను మాత్రం ఆశ్చర్యంతో, ఆనందంతో.

''మీరంటున్నది..'' నమ్మలేనట్లుగా అన్నాడు.

''అవును, నేను ఈ ఉద్యోగాన్ని వదిలేసి, భార్య పోస్ట్ తీసుకొంటాను. అయితే దీనికి నా వైపునుండీ ఓ కండిషన్ కూడా ఉంది. కొడుకైనా, కూతురైనా మా వాళ్ళకి ఇప్పుడు నేనే. కాబట్టి వాళ్ళ బాధ్యత తీసుకోవడానికి మీరు నాకు సహకరించాలి''

పరిస్థితి అర్థమయ్యింది ధనుష్‌కి. ఆ అమ్మాయి చాలా ప్రాక్టికల్ మనిషి. సమస్యని అన్ని కోణాల నుంచి చూసే మనస్తత్వం. ఈ ఒప్పందంలో ఆ అమ్మాయి పెళ్ళి సమస్య, ఉద్యోగ సమస్య, తమ వాళ్ళ సమస్యలు అన్నీ తీరుతాయి. అయితే అతనికి అర్థం కానిదల్లా ఒకటే, 'అంటే ఈ అమ్మాయి తన సమస్యల వలన తన జీవితాన్ని తాకట్టుపెట్టుకుంటోందా' అని.

''ఏంటి ఈ అమ్మాయి ఇలా అడుగుతోంది అని అనుమానిస్తున్నారా?'' అంది కొంచెం బిడియపడుతూ.

''అబ్బే, అలాంటిదేమి లేదండి. మీరు మీ వాళ్ళకోసం మీ జీవితాన్నే త్యాగం చేయాలనుకొంటున్నారా?'' ఈసారి ప్రశాంతంగా, ఎలాంటి తత్తరపాటు లేకుండానే అడిగాడు ధనుష్.

''ఇందులో ఎలాంటి త్యాగం లేదండి. అంతేకాదు కాస్త స్వార్థం కూడా ఉంది. ఎటువంటి పరిస్థితుల్లోనూ మంచి అవకాశాలను వదులుకోకూడదని. కాకపోతే ఓ ఆడపిల్ల ఇలా సిగ్గు విడిచి తన పెళ్ళి ప్రపోజల్ తనే తేవడమన్నదే మనమింకా జీర్ణించుకోలేని విషయం'' కాస్త ఆవేశంగా, ఆవేదనగానే అన్నది ప్రియంవద.

''అయ్యో! మీరు నన్నేమైనా తప్పుగా అర్థం చేసుకోవడం లేదు కదా! నిజానికి మిమ్మల్ని ఈ విషయంలో అభినందించకుండా ఉండలేకపోతున్నాను. మగవాడినైనా నేను ధైర్యంగా ఈ విషయంలో ఓ ముందడుగు వేయలేకపోయాను. అఫ్‌కోర్సు నేనేమైనా అంటే ఒంటరిగా ఉన్న అమ్మాయితో ఇన్‌డీసెంట్‌గా బిహేవ్ చేశానని, ఈవ్ టీజింగు అని మళ్ళీ మమ్మల్నే అంటారు'' అన్నాడు కాస్త సరదాగా.

అప్పటికే ప్రియంవద బుగ్గలు ఎరుపెక్కాయి. ''అంటే మీకు...'' అర్థోక్తిగా అంటుండగానే-

''నాకు ఈ పెళ్ళి హండ్రెడ్ పర్సంట్ ఇష్టమే. అంతేకాదండోయ్, మీరు ఈ కండిషన్ కాదు, ఏ కండిషన్ పెట్టినా అది నాకు టూ హండ్రెడ్ పర్సంట్ ఓకేనే'' అన్నాడు హుషారుగా.


★ ★ ★

పౌర్ణమి రాత్రి చంద్రుడి వెన్నెలలో ఆరు బయటంతా పట్టపగలుగా ప్రకాశిస్తోంది. రైలు వేగంగా వెళ్తోంది. చల్లని గాలి కిటికీలోంచి వస్తూ ప్రియంవద పెట్టుకున్న మల్లెపూల గుబాళింపులో మేళవించి ధనుష్ మొహాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కిటికీ పక్కనే కూర్చొని గోదావరి నది కోసం ఇద్దరూ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ''వెన్నెల్లో గోదావరిని చూడాలని నా చిన్నప్పటి నుంచీ ఆశరా..అదీ నా అందాల వరూధినితో'' అన్నాడు తన్మయత్వంగా ధనుష్.

''వరూధినా? ఎవరామె? పెళ్ళికి ముందే నాకెందుకు చెప్పలేదు'' చిరుకోపం ప్రదర్శించింది చిన్నగా ప్రియంవద రైల్లో ఎవరికీ డిస్ట్రబెన్సు ఉండ

## సెల్‌ఫోన్ పోయింది

**సెల్ ఫోన్లు చేతిలోనో, మెడలోనో వేసుకుని తిరగడం ఎంత కామనో ఈరోజుల్లో సెల్‌ని పోగొట్టుకోవడం కూడా అంతే కామనైపోతోంది. సెల్‌ని పోగొట్టుకున్న వాళ్లలో తనుశ్రీ కూడా చేరిందీ మధ్య. ఇటీవల ఆమె ఆగ్రా నుంచి ఢిల్లీ వెళ్లినప్పుడు టాక్సీలో సెల్ మర్చిపోయిందిట. ఆ సంగతి గ్రహించిన వెంటనే తన నంబర్‌కి డయల్ చేసేసరికి స్విచాఫ్ అని వచ్చిందిట. అలాగే ఆ ట్రావెల్స్ ఆఫీసు వాళ్ల ద్వారా డ్రైవర్‌కి ఫోన్ చేసినా స్విచాఫ్ వచ్చిందిట. సినిమా తార సెల్లంటే మామూలుదై వుండదు కదా! అంత ఖరీదైన సెల్‌ఫోన్‌ని చూస్తూ చూస్తూ ఎవరు మాత్రం వదులుకోగలరు? ఆ తర్వాత తనుశ్రీ కొత్త మొబైల్‌ని కొనుక్కుందిటలెండి. అది వేరే సంగతి!**



కూడదని.

''అయ్యో! వరూధిని అంటే మన పురాణాల్లో ఓ గొప్ప అందగత్తె. ఏదో కాస్త పొయటిక్ టచ్ ఇవ్వాలని ఏదో తెలియక వాగాను, క్షమించు'' అన్నాడు భారీ డైలాగ్ కొడుతున్నట్లు ఫోజిచ్చి.

గల గల నవ్వేసింది ప్రియంవద.

''అమ్మయ్య, నవ్వేసావు. సంతోషం. అవుగానీ, ఎప్పటి నుండో నాకో సందేహం'' అంటున్న ధనుష్‌తో...

''అడగండి, లేటెందుకు'' అంది ప్రియంవద గాలికి ముంగురులను సవరించుకొంటూ.

''అసలు ఇంటర్వ్యూకి వచ్చిన తోటి క్యాండిడేట్‌కి మ్యారేజ్ ప్రపోజల్ చేయాలని నీకు థాట్ ఎలా వచ్చింది? ఫస్ట్‌టైమ్ నిన్ను చూసి అమాయకురాలు అనుకొన్నా. అసలు చెప్పాలంటే నీతో కంపేర్ చేస్తే నేనే అమాయకుడిని'' అంటూ చిన్న పిల్లాడిలా బుంగమూతి పెట్టాడు.

''అదా టాప్ సీక్రెట్. ఎవరికీ చెప్పకూడదు'' అంటూ కాస్త బెట్టు నటించింది ప్రియంవద సరదాగా. చివరికి చెప్పింది. ''నిజానికి ఇంటర్వ్యూ రూమ్‌లోకొచ్చేవరకూ నాకు అసలు పెళ్ళి ఆలోచన రాలేదు. ఎప్పుడైతే ఫైనల్ గ్రూప్‌లో మనిద్దరి పేర్లు చూశానో, మనిద్దరిలో ఒకరికే ఉద్యోగం వస్తుందని తెలిసిందో అప్పటి నుంచే తీవ్రంగా ఆలోచించటం మొదలెట్టాను. కాసేపటికే నాకు ఈ థాట్ వచ్చినా మీరు ఎలాంటి వారో అని స్టడీ చేయడం మొదలెట్టాను. ముందు ఆ ఇంటర్వ్యూలో ఆ చివరి స్టేజీ దాకా మీరు రాగలిగారంటే మీ తెలివితేటలు, నాలెడ్జీ అర్థం చేసుకొన్నాను. ఆ తర్వాత మాటల్లో మీ ఎడ్యుకేషన్ బ్యాక్‌గ్రౌండ్, ఇతర విషయాల పట్ల మీ అవగాహననీ అర్థం చేసుకొన్నాను. ఇక ముఖ్యమైనది మీ క్యారెక్టర్. అంతసేపు మీరు నాతో గడిపినా ఎక్కడా మీరు అసభ్యంగా ప్రవర్తించకపోవటం, మీ మాటల్లో నిజాయితీ, సంస్కారం అన్నీ నన్ను ఆకట్టుకొన్నాయి. నిజానికి పెద్దలు ఎవరినో తీసుకువచ్చి పెళ్ళిచూపుల పేరుతో మన ముందు ఉంచుతారు. ఆ కొద్ది సమయంలోనే మన జీవితానికి కావల్సిన నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. మరి ఈ మాత్రం సమయం చాలదా నాకు అని అన్పించింది. అంతేకాదు, పెద్దలు కుదిర్చే అలాంటి పెళ్ళిచూపుల్లో సందర్భానికి తగ్గట్లు ఆ వ్యక్తులు అంటే పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు తమ సహజసిద్ధమైన లక్షణాలను పక్కన పెట్టి కాసేపు నటించవచ్చు. కానీ మనకి ఆరోజు ఆ అవసరం లేదు. నిజానికి మనిద్దరిలో న్యాయంగా ఆ సమయానికి ఆ ఆలోచనలు లేవు. అలాంటప్పుడే వ్యక్తుల సహజ లక్షణాలను అవతలి వారు తేలిగ్గా తెలుసుకోవచ్చు. అదే అక్కడ నేను చేసింది'' తేలిగ్గా అంటున్న ప్రియంవదని సంభ్రమాశ్చర్యాలతో చూడసాగాడు ధనుష్.

''నా భార్య తెలివైనదని తెలుసుగానీ ఇంత అని ఇప్పుడే తెలుసుకొన్నాను'' అన్నాడు మెచ్చుకోలుగా.

వెంటనే తనని ఉడికించడానికి అన్నట్లుగా ''మరీ ఇంత తెలివిగా ఆలోచించావు, ఆ ఉద్యోగం ఒకవేళ నీకే వస్తే, అప్పుడు నీ లైఫే మారిపోయి ఉండేది కదా! మీ పేరెంట్స్ నీకో మంచి సంబంధాన్నే తెచ్చుండేవాళ్ళేమో! అప్పుడు 'నువ్వు త్యాగం చేసిన ఉద్యోగం సంపాదించిన ఉద్యోగస్తుడిని' చేసుకొనే బాధ నీకు ఉండేది కాదు గదా'' అంటున్న ధనుష్ నోటికి అడ్డంగా తన చెయ్యి పెట్టి ''దయచేసి ఇంకెప్పుడూ ఆ మాట అనకండి. మీరన్నట్లుగా కాక ఒకవేళ ఆ ఉద్యోగం మీకే వచ్చి ఉంటే అప్పుడు నేను ఇంత ఆనందకరమైన జీవితాన్ని మిస్ అయ్యేదాన్ని కదా'' అంటోన్న ప్రియంవద చేతిని తన చేతిలోకి తీసుకుంటూ ''థాంక్యూ రా'' అన్నాడు నిజాయితీగా.

ఈసారి ధనుష్‌ని తను ఉడికించాలని ''అయినా ఒకవేళ ఉద్యోగం నాకే వచ్చినా, నాకు మా పేరెంట్స్ మంచి సంబంధం తెచ్చినా, ఆ వచ్చేవాడు నా వల్ల వచ్చే కట్నంతోపాటు, నా జీతం చూసి చేసుకొంటాడు గానీ నన్ను అర్థం చేసుకొంటాడని గ్యారంటీ ఏమిటి? అదే మీరైతే కట్నం తీసుకోలేదు. పైగా మా వాళ్ళని నేను ఎలా చూడాలనుకొన్నానో అలానే చూస్తున్నారు. ఇంకా నాకు రోజూ ఉద్యోగం చేస్తూ, అటు ఆఫీసులో, ఇటు ఇంట్లో నలిగిపోయే బాధ తప్పించారు. చూస్తూ చూస్తూ ఎవరైనా ఇలాంటి ఛాన్స్ వదులుకుంటారేమిటి?'' అంది గోముగా.

''అమ్మదొంగా! ఇంతటి మాస్టర్ ప్లాన్ వేసి అమాయకుడిని, ఏమీ తెలియని నన్ను ముగ్గులోకి లాగుతావా? ఉండు నిన్నేం చేస్తానో..'' అంటూ దగ్గరికి రాబోయి రైలు గోదావరి బ్రిడ్జి మీదకు రావడంతో పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ఒక్కసారి ఉలిక్కిపడి గట్టిగా ప్రియంవద చేయి పట్టుకొన్నాడు. ప్రియంవద సైతం ఆ చేయిని మరింత పదిలంగా, వదలకుండా పట్టుకొని భర్తతో పాటు కిటికీలోంచి వెన్నెల్లో గోదారి అందాన్ని తదేకంగా రెప్ప వేయకుండా చూడసాగింది.

☆

## భూమిక వయసెంతో?

**తెలుగు సినిమాల్లోకి భూమిక వచ్చి దాదాపు ఏడేళ్లు దాటుతున్నాయి. కానీ ఇంకా ఆమె తొలి చిత్రం నాటి 'స్లిమ్ అండ్ ట్రిమ్' అందాలతోనే కనిపిస్తూ వుంటుంది భూమిక. అయితే ఇటీవల కాలంలో శ్రియ, నయనతార లాంటి తారలు తెలుగులో బిజీ అయ్యారు. వయసుల ప్రస్తావన వచ్చినప్పుడు తను నయనతార, శ్రియల ఏజ్‌గ్రూప్‌లోకే వస్తానంటోందిట భూమిక. కానీ అందరితోపాటూ ఆమెకి కూడా తెలుసు- వాళ్లిద్దరికంటే భూమిక 'కాస్త' పెద్దదే అని. భూమిక అలా నాజూగ్గా వయసు తక్కువగా కనిపించడానికి కారణం ఆమె క్రమం తప్పకుండా చేసే 'యోగా'యేనని ఘంటాపథంగా చెబుతున్నారు కొంతమంది. అయితే కావచ్చు!**

